నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్ - నిర్మల్
5 | నిజామాబాద్ ఆదివారం 10 నవంబర్ 2024 | ADILABAD NIRMAL

ఓటరు నమోదును పకడ్బందీగా చేపట్టాలి

ఓటరు జాబితాను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

తాంసి(భీంపూర్), నవంబర్ 9 : ఓటరు నమోదు, సవరణ పక్కగా చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఆదేశించారు. భీంపూర్ మండలంలో పిప్పల్‌కోటి పంచాయతీలో అదనపు కలెక్టర్ ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దార్ నలంద ప్రియ, ప్రత్యేకాధికారి కిషన్, సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు కేటీఆర్ ప్రశంస

ఆదిలాబాద్, నవంబర్ 9(నమస్తే తెలంగాణ) : బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను బీఆర్ఎస్ యువనేత కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశంసించారు. జిల్లాలో సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో తేమ పేరిట పంటను కొనుగోలు చేయడానికి నిరాకరిస్తున్నారు. ఇందుకు నిరసనగా శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బోథ్‌లో మూడు జిన్నింగ్‌లలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి నిరాకరించారు. రైతులకు మద్దతు ధర చెల్లించని సీసీఐ కేంద్రాలను తాను ప్రారంభించేది లేదన్నారు. ఎక్స్ వేదికలో బీఆర్ఎస్ యువనేత కేటీఆర్ మంచి నిర్ణయం ఎమ్మెల్యే గారు అంటూ ప్రశంసించారు.

ఎక్స్‌లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ప్రశంసించిన కేటీఆర్

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

కాంగ్రెస్ పాలన నచ్చక బీఆర్ఎస్ వైపు

కాంగ్రెస్ నాయకులను పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి(భీంపూర్), నవంబర్ 9 : కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనపై స్వయానా కాంగ్రెస్ వారికి విసుగు పుడుతున్న విషయం గమనార్హమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. నేరడిగొండలోని తన నివాసంలో ఎమ్మెల్యే భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, శ్రీకాంత్‌కు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న ఆధ్వర్యంలో పిప్పల్‌కోటిసహా భీంపూర్ మండలం ఇప్పటికే వందశాతం బీఆర్ఎస్ అడ్డాగా ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, ప్రీతం రెడ్డి, సజన్, గంగయ్య, దేవేందర్‌రెడ్డి సవాయిరాం, రమేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయం ఆవరణలో నిరసన తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

ఆదిలాబాద్ పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రేవంత్.. ఖబద్దార్..

సీఎం నోరు పారేసుకోవడంపై మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు

- అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ చిత్రపటాలు దహనం
- చర్యలు తీసుకోవాలని ఎస్పీకి మాజీ మంత్రి రామన్న ఫిర్యాదు

ఆదిలాబాద్, నవంబర్ 9(నమస్తే తెలంగాణ) : మూసీ పునరుజ్జీవ పాదయాత్ర అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించి సీఎం చిత్రపటాన్ని దహనం చేశారు. రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరిచి హింసను ప్రేరేపించేలా, ప్రజలను రెచ్చగొట్టేలా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై సీఎం రేవంత్ రెడ్డి నోరు పారేసుకోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 11 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, సీఎం అసమర్థపాలన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యతిరేకతను జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి తన స్థాయిని మరచి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. హింసను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ గౌష్ ఆలంకు బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఆందోళనలో మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, మెట్టు ప్రహ్లాద్, అలాల అజయ్, విజ్జిగిరి నారాయణ, దాసరి రమేశ్, గంధ్రత్ రమేశ్, కొండ గణేశ్, దమ్మపాల్, పవన్ నాయక్, సతీశ్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న మాజీమంత్రి జోగు రామన్న, నాయకులు

క్లాప్ కొడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

కళాకారులకు కొదవలేదు

మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, నవంబర్ 9 : ఆదిలాబాద్ జిల్లాలో కళాకారులకు కొదవలేదని, ఆదిలాబాద్ అందాలు సినీ పరిశ్రమతోపాటు టూరిస్టులను ఆకట్టుకుంటున్నాయని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం యాదవ సంఘ భవనంలో నూతన సినిమా ప్రారంభోత్సవానికి క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఏబీ క్రియేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ గాజు గౌడ్ దర్శకత్వంలో నూతన చిత్రం అనాథ ప్రేమ షూటింగ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట వినాయకుడి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి చిత్ర యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, బట్టు సతీష్, చిన్న పటేల్, డైరెక్టర్ గజ్జు గౌడ్, భూపతి, నారాయణ రెడ్డి, హీరో కల్యాణ్, హీరో భీమేశ్, హీరోయిన్ యోగిత, విలన్ విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 9 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి సమగ్ర కుటుంబ సర్వేపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో కలిసి కలెక్టర్ అభిలాష అభినవ్‌తో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సర్వేను అధికారులు సమన్వయంతో నిర్వహించి సక్సెస్ చేయాలన్నారు. సర్వే ప్రక్రియను యావత్తు దేశం గమనిస్తుందన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. సందేహాలకు తావులేకుండా ప్రజల నుంచి కచ్చితమైన సమాచారం నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియను సూపర్‌వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కాన్ఫరెన్సులో ఇన్‌చార్జి డీఆర్వో రత్నకల్యాణి, సీపీవో జీవరత్నం, డీపీవో శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్‌గౌడ్, శంకర్, అంబాజి, శ్రీనివాస్, మోహన్‌సింగ్, ఏడీ మార్కెటింగ్ శ్రీనివాస్, ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్ రాథోడ్ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్లు ఖమర్ అహ్మద్, రాజేశ్ కుమార్, మనోహర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

సందేహాలను నివృత్తి చేస్తూ ముందుకు సాగాలి..

ఎదులాపురం, నవంబర్ 9 : సమగ్ర సర్వేలో ప్రజలకు సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్లు ఎన్యుమరేటర్లు పకడ్బందీగా సర్వే సమాచారం నమోదు చేయాలని తెలిపారు.

బుక్‌లెట్‌లో 56 అంశాలు

కలెక్టర్ రాజర్షి షా సీపీవో, డీపీవో, డీఈవో, మున్సిపల్ కమిషనర్, మండల సర్వే టీమ్స్ ఎంపీడీవో, సూపర్‌వైజర్, ఎన్యుమరేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. సర్వే కొరకు జారీ చేసిన బుక్‌లెట్‌లో 56 అంశాలున్నాయని.. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్ , సీఈవో జితేందర్‌రెడ్డి, డీఈవో ప్రణీత, మున్సిపల్ కమిషనర్, డీపీవో శ్రీలత, డీఎల్‌పీవో ఫణీంద్ర పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర కల్పించాలి

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, నవంబర్ 9 : తేమతో సంబంధం లేకుండా పత్తికి కనీస మద్దతు ధర కల్పించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బోథ్‌లోని స్వప్న జిన్నింగ్ ఫ్యాక్టరీలో పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఫ్యాక్టరీ వరకు రైతులు, నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పత్తి కొనుగోళ్లలో తేమ చూపుతూ కొనుగోలుకు నిరాకరించడం సరికాదన్నారు. చలి తీవ్రత ఎక్కువ ఉండి ఉదయం పూట మంచు పడుతుందన్నారు. దీంతో 8 నుంచి 12 శాతం తేమ ఉన్న పత్తినే సీసీఐ వారు కొనుగోలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇక్కడి ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా తేమ శాతం 20 వరకు ఉన్నా కొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ డి.నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆర్.సంధ్యారాణి, సురేందర్ యాదవ్, తాహెర్ బిన్ సలాం, లింగారెడ్డి, డాక్టర్ స్వామి, తిరుమల్ గౌడ్, సజన్ లాల్, శ్రీధర్‌రెడ్డి, గాడ్గె సుభాష్, వినయ్ ఉన్నారు.

స్వప్న జిన్నింగ్ మిల్లులో పత్తిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఓటరు సవరణ కార్యక్రమాన్ని అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

ఓటరు సవరణను నిర్వహించాలి

నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

సోన్, నవంబర్ 9 : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం నిర్మల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 8, 9 తేదీల్లో అన్ని పోలింగ్ బూత్‌ల్లో బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఓటరుగా నమోదు, పేరు, చిరునామా వంటి వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే తమ అభ్యంతరాలను అధికారులకు ఆధారాలతో తెలుపవచ్చన్నారు. జనవరి 1,2025 నాటికి 18 ఏళ్లు నిండబోవు యువతి, యువకులు ఫారం నంబర్ 6తో ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రత్నకల్యాణి పాల్గొన్నారు.

సర్వేకు సహకరించాలి..

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 9 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్వేపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. సర్వే ఆధారంగా అర్హులైన లబ్ధిదారులకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు. కొన్ని గ్రామాల్లో సర్వేను బహిష్కరించడం సరికాదన్నారు. జిల్లాలో వివిధ కారణాలతో సర్వేను బహిష్కరించిన, అడ్డుకునే ప్రయత్నం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సర్వేపై అపోహలు పెట్టుకోకుండా ప్రజలందరు సర్వేలో పాల్గొనాలని కోరారు.

మా గోస పగోడికి కూడా రావొద్దు..

నమస్తే తెలంగాణలో ప్రచురించిన కథనం

తొలిగిన ట్రాన్స్‌ఫార్మర్ కష్టాలు

‘నమస్తే’ కథనానికి స్పందన

లక్ష్మణచాంద, నవంబర్ 9 : మండలంలోని పీచర, పొట్టపెల్లి(కే), పార్‌పెల్లి గ్రామాలకు చెందిన భూములకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ వారం రోజుల క్రితం కాలిపోయింది. దీంతో రైతులు ఈ నెల 7న తమ సొంత ఖర్చులతో, ప్రైవేటు వ్యక్తి సహాయంతో ట్రాన్స్‌ఫార్మర్‌ను నిర్మల్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయానికి తీసుకెళ్లారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫర్ స్థానంలో మరో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్‌శాఖ సిబ్బంది రైతులకు అందజేశారు. విద్యుత్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా సకాలంలో స్పందిచకపోవడంతో రైతులు ‘నమస్తే తెలంగాణ’ దినపత్రికను సంప్రదించారు. రైతుల దీనగాథలు తెలుసుకుని శుక్రవారం ‘మాగోస పగోడికి కూడా రావద్దు’ అనే శీర్షికతో వార్త ప్రచురించింది. వెంటనే స్పందించిన అధికారులు శనివారం మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చారు. రైతుల సమస్యలు తీరడంతో రైతులు ‘నమస్తే తెలంగాణ’ దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

కాలిపోయి ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ బిగించిన విద్యుత్‌శాఖ సిబ్బంది

వృద్ధుల రక్షణను బాధ్యతగా భావించాలి

జిల్లా సంక్షేమ అధికారి బి.సబిత

గంగుబాయిని సన్మానిస్తున్న వయోవృద్ధుల సమాఖ్య సభ్యులు

ఎదులాపురం, నవంబర్ 9 : వయోవృద్ధుల రక్షణను భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని జిల్లా సంక్షేమాధికారిణి బి.సబిత అన్నారు. అక్టోబర్ 1న నిర్వహించిన ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి హాజరు కాలేని స్థితిలో ఉన్న వృద్ధులను శనివారం వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో వారి ఇళ్ల వద్దకే వెళ్లి సత్కరించారు. ఇందులో భాగంగా రాణిసతీజి కాలనీలోని 90 యేళ్లు పైబడిన వృద్ధురాలు నాలం గంగుబాయిని సత్కరించారు. 90 యేళ్లు పైబడిన వయస్సులోనూ ఆరోగ్యం, చలాకిగా ఉండ డం ఆ తరానికి సాధ్యపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో పోశెట్టి, వయోవృద్ధుల సమాఖ్య సభ్యులు గుండా వామన్‌రావ్, నీల కిషన్, కిశోర్, మోహన్, ప్రకాశ్, భాస్కర్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలు

ఎదులాపురం, నవంబర్ 9 : ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శనివారం ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలికల జిల్లాస్థాయి హాకీ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలను ఎంపిక చేస్తామని పోటీల నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన జిల్లా జట్టు నిజామాబాద్ జిల్లాలో ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు నిర్వహిం చే రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కాం తారావ్, పీడీలు జాదవ్ రవీందర్, హరిచర ణ్, అతుల్, ఖేలో ఇండియా హాకీ కేంద్రం శిక్షకుడు శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు అశోక్, మహమ్మద్, గోవింద్ ఉన్నారు. ఎస్ఏఎఫ్ అండర్-14 బాల బాలికల జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీల కన్వీనర్ పి.రాజేశ్, ఎన్.హరిచరణ్, రాము, ఆర్.రవీందర్, ప్రతాప్ సింగ్, జయశ్రీ, తదితరులు ఉన్నారు.

క్రీడాకారులతో పోటీల నిర్వాహకులు

సుంకిడిలో సర్వేను పరిశీలిస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ఇచ్చోడ, నవంబర్ 9 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం సిరికొండ మండలంలోని సుంకిడి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు. సర్వే ఫారంలోని వివరాలను వెంట వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో ఫణిందర్, ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ తుకారాం, ఏపీవో సంతోష్, ఎంపీవో సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

పొరపాట్లు దొర్లకుండా చూడాలి..

గుడిహత్నూర్, నవంబర్ 9 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వేలో పొరపాట్లు దొర్లకుండా చూడాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. ప్రజలు కుటుంబ సర్వేకు సహకరించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో అబ్దుల్ హై, తదితరులు పాల్గొన్నారు.